విశాలాంధ్ర శ్రీకాకుళం

పేజ్ నెం. 9

గురువారం 4, ఏప్రిల్ 2024

కొత్తూరులో కొనసాగుతున్న వైసీపీ ప్రచారం

విశాలాంధ్ర - కోత్తూరు : కొత్తూరుపై వైసీపీ నాయుకులు ప్రత్యేక దృష్టి పెట్టారు గత మూడు రోజులగా కొత్తూరు గ్రామం లో ఎమ్మెల్యే తనయుడు ఓం శ్రీకృష్ణ ఆద్వర్యంలో వైసీపీ స్థానిక నాయుకులు పలు వీధుల్లో ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వైసీపీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు రెడ్డి శాంతి ,పెడాడ పరమేశ్వరరావులకు ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని ఓం శ్రీకృష్ణ కోరారు వెనుకున్న కొందరు నాయుకులు పించన్ దార్లు తో మాట్లాడుతూ ఈ నెల మీకు పించెన్ సొమ్ము ఇవ్వడంలో జాప్యానికి కారణం చంద్రబాబు నాయుడు అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కమిటీ అధ్యక్షులు సారిపిల్లి ప్రసాద్ రావు, పియే సియేస్ ఛైర్మెన్ చింతడా సూర్యానారాయన, వైసీపీ జిల్లా కార్యదర్శి భూర్లి శ్రీనివాస్ రావు, వైసీపీ నాయుకులు గండి వలస ఆనందరావు తదితరులున్నారు.

ఎన్నికల నిర్వహణలో ఆర్ఓలు, ఏఆర్ఓలు, సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఆర్ఓలు, ఎఆర్ఓలు, సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం, సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోని, ఎటువంటి పొరపాట్లు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. బుధవారం ఉదయం డా. బి ఆర్. అంబేద్కర్ కళావేదికలో ఆర్ఓలు, ఎఆర్ఓలు, సెక్టోరియల్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జిలానీ సమూన్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ సంయుక్తంగా పాల్గొ న్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ గతంలో ఎన్నికలు విధులు నిర్వహించిన అనుభవం ఉన్నవారే అన్నారు. అయితే ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉదేశ్యం మనకి తెలిసిన అంశాలను మరొక్కసారి నెమరు వేసుకోవడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు వస్తాయాన్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం నుండి ఎన్నికల సామాగ్రి తీసుకోవడం, హెూమ్ ఓటింగ్, ఈవిఎంల పనితీరు తదితర అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మనం చేసే పనిపై నమ్మకం కలిగినరోజు మనం శతశాతం విజయం సాదించగలమన్నారు. ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం జారీ చేసిన కొత్త నిబంధనల ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని చెప్పారు. శిక్షణ పొందిన రోజు నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు అన్ని అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్ఓలు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లపై ముందస్తు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ.వి.ఎమ్ నోడల్ అధికారి జిల్లా ఉపాధి అధికారిణి కె సుధ ఈవిఎం, వివిపేట్ పనితీరు చేపట్టవలసిన విధులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. అలాగే బ్యాలెట్ యూనిట్, ఇవిఎం, వివిపేట్ పనితీరు పేపర్ లోడింగ్, బ్యాటరీ ఇన్సట్ తదితర అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. శిక్షణా తరగతుల్లో డ్వామా పి.డి చిట్టి రాజు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, శ్రీకాకుళం,పలాస ఆర్డిఓలు ఆర్ఓలు సి హెచ్ రంగయ్య, భరత్ కుమార్ నాయక్, ఆర్ఓలు,ఎ.ఆర్.ఓలు, నోడల్ ఆఫిసర్స్, సెక్టోరియల్ అధికారులు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రెనీస్ పి మెప్మా పి.డి కిరణ్ కుమార్, బాలాజీ నాయక్, కె శేషగిరి, ఎన్నికల ఉప తహసీల్దార్లు తదితరులు హాజరయ్యారు.

ఆశ్రమానికి ఆశ్రమవాసే రూ.50 వేలు విరాళం

విశాలాంధ్ర - హిరమండలం : మండలకేంద్రమైన హిర మండలం 2 సచివాలయం ప్రక్కన గల ప్రేమ సాయి వృద్ధాశ్రమానికి రూ.50వేలు బుధవారం ప్రేమ సాయి ఆశ్రమ వాసి తామాడ సరస్వతి ఆశ్రమ కోఆర్డినేటర్ ఎస్ సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశ్రమం సేవలు చాలా అద్భుతంగా ఉన్నాయని, ఆమె ఆశ్రమానికి వచ్చి మూడు సంవత్సరాలు అయిందని, ఆశ్రమంలో ఉన్న మందిరముల వలన మానసిక ప్రశాంతంగా ఉందని, నిర్మాణములో ఉన్న ఆంజనేయ స్వామి వారి గోపురం నిర్మాణ నిమిత్తము ఈ 50 వేలను వినియోగించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ సభ్యులు బి సురేష్ (చంటి మాస్టారు), జోషుల గోవింద శర్మ మేనేజర్ కే జయరాం ఆశ్రమ వాసులు కె నరసింహమూర్తి, చంద్రభూషణ్ తదితరులు ఉన్నారు.

కొత్త తరహా పనులపై దృష్టి సారించాలి : ఎంపీడీవో పద్మజ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనుల్లో భాగంగా కొత్త తరహా పనులు పై దృష్టి సారించాలని స్థానిక ఎంపీడీవో ఎచ్చెర్ల పద్మజ అన్నారు. బుధవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యము చెరువు పనులనే కాకుండా కొత్త తరహా లో ఫారం ఫాన్స్, మినీ పెర్కులేషన్ టాంక్ లు, మినీ అమృత సరోవర్, గ్రీన్ ఇంగు ఆఫ్ ఇల్లాక్స్ వంటి కొత్త పనులపై దృష్టి సారించాలన్నారు. కొత్త తరహా పనులపై ప్రత్యేక దృష్టి సారించి మొదట ప్రాధాన్యత క్రమంలో పనులు నిర్వహించాలని ఆమె సూచించారు. అలాగే మండలంలో గల ప్రతి గ్రామపంచాయతీ మరియు ఆవాస గ్రామాల్లో పనులు ప్రారంభించాలని, పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆమె సూచించారు. అలాగే పనుల నిర్వహించేటప్పుడు సమయపాలన పాటించాలని వేసవి దృష్టిలో ఉంచుకొని ఉదయం 6.30 నుండి 10.30 వరకు అలాగే మధ్యాహ్నం 3.30 నుండి 6 గంటల వరకు పనులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి. హరిప్రసాద, ఈసీ టి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సిక్కోలు స్వచ్ఛంద సేవాసమితి తరుపున ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - పోలాకి : మండలంకు చెందిన దాసరి యశ్వంత్ అబ్బాయికి చెవుడు మరియు మూగ, కొద్ది రోజుల క్రితం తండ్రి అనారోగ్యంతో చని పోవటం జరిగింది. యశ్వంత్‌కు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని డాక్టర్ తెలియజేశారు. నయమవడానికి ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుందని చెప్పడంతో, ఏమీ చేయలేక, పిల్లవాడు పరిస్థితి చూసి తల్లి బాధపడుతూ సహాయం కోసం సిక్కోలు స్వచ్ఛంద సేవాసమితిని సంప్రదించారు. తల్లి తన కష్టంతో దొరికిన కూలీ పనిచేస్తూ అబ్బాయికి వైద్యం చేయిస్తున్నారు. రెక్కాడితే డొక్కాడని బతుకులు, నిరుపేద కుటుంబం, సొంత ఇల్లు కూడా లేదు. విషయం తెలుసుకున్న సిక్కోలు స్వచ్ఛంద సేవాసమితి సభ్యులు బుధవారం రూ.13వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బ్రాహ్మం, పోలరావు, అనిల్, రమేష్ మరియు గోవిందరావులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో పండ్లు, రొట్టెలు పంపిణీ చేసిన అల్లు అర్జున్ అభిమానులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా బుదవారం రిమ్స్ ఆసుపత్రిలో బన్నీ ఫ్యాన్స్ రోగులకి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలిండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించగా అల్లు అర్జున్ అభిమానులు వార్డులలో తిరిగి రోగులకి పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా శాఖ పుక్కళ్ల నవీన్, భాను బన్నీ, మోహన్ రావు, రమణారెడ్డి, కెల్ల గిరి, భాస్కర్, సాయి, ఉస్మాన్, తరుణ్, రామ్ చరణ్ యువత అధ్యక్షుడు తైక్వాండో గౌతం, చంటి, సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ, సీర రాజు, పండు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వెంటనే 'డి' డివిజన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : విలీన మున్సిపల్ కార్మికులకు వెంటనే "డి"డివిజన్ ఏర్పాటు చేసి, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా నాయకులు టి.తిరుపతిరావు, మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అప్పల రాజు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 2017 నుండి విలీన పంచాయతీ కార్మికులను నగర కార్పొరేషన్‌లో విలీనం చేశారని అన్నారు. ఈ రోజుకి వారికీ డివిజన్ ఏర్పాటు చేయడంలో మున్సిపల్ ఆరోగ్య అధికారి తాత్సారం చేస్తున్నారని, ఆయన నియంతృత్వగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పర్మినెంట్ కార్మికులకు ఇవ్వాల్సిన సరెండర్ సెలవులు, ఇంక్రిమెంట్లు, 30 సంవత్సరాల సీనియార్టీ కార్మికులకు స్పెషల్ ఇంక్రిమెంట్లు అమలు చేయాలని కోరారు. నగర పారిశుధ్య అవసరాలకు అనుగుణంగా సరిపడా కార్మికులను నియమించాలని, కార్మికులకు వృత్తికి పరికరాలు, వృత్తి రక్షణ పరికరాలు వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్టిచ్చింగ్ చార్జీలు వెంటనే ఇవ్వాలని కోరారు.క్లాప్ డ్రైవర్లకు జీతాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని, యూనిఫారములు వెంటనే ఇవ్వాలని, కాస్మోటిక్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరరించని యెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.గురుమూర్తి, ఎన్.బాబురావు, ఎన్. పార్థసారధి, ఆర్.గణేష్, ఎ. పెద్ద మని, పి.గోపి, బి.కూర్మరావు, జె.సింగ్, కె.రామచంద్ర, కె.తారక, సోగ్గాడు, రసూల్, మంగవేని, సరస్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అవకాశం కల్పించండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా : ఎంజీఆర్

విశాలాంధ్ర - హిరమండలం : సైకిల్ గుర్తుకే ఓటు వేసి పాతపట్నం నియోజకవర్గం ను కొత్త పట్నం గా తీర్చి దిద్దే సౌభాగ్యం ను కల్పించాలని పాతపట్నం టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందరావు బుధవారం హిరమండలం లో ప్రచారం నిర్వహించారు. ఒక్క అవకాశాన్ని కల్పించండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని తెలుగుదేశం, జనసేన, బిజేపి మిత్రపక్షాల ఉమ్మడి అభ్యర్థి మామిడి గోవిందరావు ప్రజలను అభ్యర్థించారు ఇంటింటికి ప్రచారంలో భాగంగా బుధవారం హీరమండలం మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్తూ సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు అలాగే పాతపట్నాన్ని సరికొత్త పట్నంగా తీర్చిదిద్దాలన్నదే నా అశయమని ప్రజలకు తెలియజేస్తూ, ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. మిత్ర పక్షాలతో కలసి ప్రచారంలో పాల్గొన్న కూటమి అభ్యర్థికి అడుగడుగున వీర తిలకాలతో కర్పూర హారతులతో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ సలాన శరత్ కుమార్, దుక్క శ్రీకాంత్ రెడ్డి, అమర చిరంజీవి, హిరమండలం టీడీపి అధ్యక్షులు యాళ్ళ నాగేశ్వరరావు, పోతురాజు శ్రీధర్, చాపర రామారావు, లాడే శ్రీ కృష్ణ, పి బాలు, దాము, అప్పల రెడ్డి తదితరులతో పాటుగా టీడీపి, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి ...అభివృద్ధి చూపిస్తాం....

ఉమ్మడి అభ్యార్థులు ఎన్ఈఆర్, కలిశెట్టి

విశాలాంధ్ర - రణస్థలం : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో (ఎన్‌డిఎ) ఉమ్మడి పార్టీ అభ్యార్థులుగా బిజేపి పార్టీ నుండి ఎచ్చెర్ల అసెంబ్లీ అభ్యార్థిగా పోటీ చేయునున్న నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) విజయనగరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యార్థిగా కలిశెట్టి అప్పలనాయుడు లను ఆదరించి గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని నడుకుదిటిపాలేం ఎన్ ఈఆర్ క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి పార్టీ అభ్యార్థులు విలేఖర్ల సమావేశం ఏర్పాటులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి అభ్యార్థులకు ఓటు ద్వారా ఓక్క అవకాశం ఇస్తే ఎచ్చెర్ల నియోజకవర్గం, విజయనగరం పార్లమెంట్‌ను అభివృద్ధి చేసి చూపిస్తామని ఓటర్లకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత వాసులుగా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు తాము నిర్వహిం చామని అన్నారు. అలాగే వైకాపా ప్రభుత్వం ప్రజలుపై నిరంకుస పాలన సాగిస్తుందని కావున వైసీపి ప్రభుత్వానికి ఓటు రూపంలో ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని వారు ప్రజలను కోరారు. వైసీపీ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి జరగలేదని,నిరుద్యోగ సమస్యస మరింత పెరిగింది, గ్రామాల్లో ఎక్కడ కూడా రోడ్లు,కాలువలు, కనీస మౌళిక సదుపాయాలు కూడా లేవని వారు ఆరోపించారు. టీడిపి, బిజేపి,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్లుగా పనిచేసి ఎచ్చెర్ల అసెంబ్లీకి నడుకుదిటి ఈశ్వరరావును,విజయనగరం పార్లమెంట్‌కు కలిశెట్టి అప్పలనాయుడును అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడిపార్టీ నాయుకులు పిసిని జగన్నాథం నాయుడు, పిన్నింటి భానోజీనాయుడు,డిజిఎం ఆనందరావు, ముప్పిడి సురేష్, బెండు మల్లేసు,అప్పడుదొర,లక్ష్మణరావు, అప్పలనాయుడు, ఇజ్జాడ శ్రీనివాసరావు, దుమ్ము అశోక్, లంక ప్రభాకరరావు, శ్యామలరావు, కనకారావు, రమేష్ అశిరినాయుడు,విశ్వక్సేన్ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థిగా బైపల్లి పరమేశ్వరరావు

జై భారత్ పార్టీ టికెట్టు ఖరారు చేసిన జేడీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం : టెక్కలి నియోజకవర్గం జై భారత్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బైపల్లి పరమేశ్వరరావును ఆ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు జెడి లక్ష్మీనారాయణ ఖరారు చేశారు. ఈ మేరకు ఆ పార్టీ టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్తగా నియామక పత్రాన్ని ఇటీవల అందజేస్తారు. బీటెక్ ఇంజనీరింగ్ చేసిన బైపల్లి పరమేశ్వరరావు గతంలో పలు రంగాల్లో సంక్షేమ కార్యక్రమాలు, సహాయ కార్యక్రమాలు చేపట్టారు. అప్పట్లో పలు పత్రికల్లో ఆయన చేసిన సేవలకు ప్రశంసలు పొందారు. ఈ మేరకు గుర్తించిన జాతీయ పార్టీ అయిన జై భారత్ పార్టీ అధినేత జెడి లక్ష్మీనారాయణ ఆయన సేవలను గుర్తించి టెక్కలి నియోజకవర్గం కి ఎమ్మెల్యే టికెట్ను ఖరారు చేసినట్లు తెలిపారు. గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావు ప్రపంచంలో చరిత్రగా నిలిచిన, భారతదేశ నికే గర్వకారణమైన, భారత దేశం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్టుదల, దీక్ష గా మారిన అయోధ్య రామ మందిరం నిర్మాణానికి తన వంతుగా లక్ష రూపాయలు విరాళాలని అందజేశారు. అలాగే భారతదేశం రక్షక దళానికి సైనిక దళానికి తన వంతుగా విరాళాల సేకరణ విభాగానికి అందజేశారు. అలాగే తితిలి తుఫాన్, హుదుద్ తుఫాన్ సమయాల్లో అభాగ్యులను ఆదుకునేందుకు తనవంతుగా విరాళాల సేకరణ సంస్థకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే తూర్పుగోదావరి జిల్లాలో నిరు పేద కుటుంబానికి చెందిన పసిపాప ప్రమాదానికి గురి కావడంతో, తనవంతుగా ఆపద్బాంధవుడు గా, ప్రాణ దాతగా అండగా నిలిచి ఆర్థిక సహాయం చేసి, ఆసుపత్రి తీసుకువెళ్లి చికిత్స చేయించి, ప్రాణాలు రక్షించారు. అటువంటి సేవా తత్పరుడైన పరమేశ్వరరావు కు టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ లభించడంతో సర్వత్ర హర్షాతిరేకాలు వెల్లివిరిస్తున్నాయి. బీటెక్ ఇంజనీరింగ్ చేసిన పరమేశ్వరరావు మత్స్యకారుల వర్గానికి చందడంతో జిల్లాలో కల మత్యకార నాయకులతో పాటు, సంతబొమ్మాళి మండలంలో కల నాయకులు, యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీలో గౌరవం, గుర్తింపు లేవు

- అందుకే పార్టీకి రాజీనామా
- త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా
- కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి

విశాలాంధ్ర - అరసవల్లి : వైసీపీలో తనకు గౌరవం, గుర్తింపు లభించలేదని, అందుకే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నానని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం నగరంలోని ఓ హెూటల్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృపారాణి మాట్లాడుతూ జగన్ ఆలోచనలు, ఆశయాలు నచ్చి 2019 ఎన్నికలకు ముందు వైకాపాలో చేరానన్నారు. అయితే పార్టీలో ఆశించిన స్థాయిలో తనకు ఆదరణ లభించలేదన్నారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవి నుంచి కూడా అర్థంతరంగా తప్పించారని, దీనిపై తనకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదన్నారు. జిల్లా లోని కొందరు నాయకుల వల్లే వైసీపీ పెద్దలు తనను వ్యూహా త్మకంగా పక్కన పెట్టారన్నారు. ఇటీవల టిక్కెట్ల కేటాయింపు విష యంలోనూ, దాని తరువాత తనను పిలిచి మాట్లాడలేదన్నారు. వీటన్నింటితో కలత చెంది పార్టీని వీడాలనే నిర్ణయానికి వచ్చాన న్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నానని జరుగుతున్న ప్రచా రంలో వాస్తవం లేదన్నారు. దీని అనుచరులతో మాట్లాడి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని కృపారాణి తెలిపారు. విలేకరుల సమా వేశం డాక్టర్ కిల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రానున్నది టీడీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర - మందస : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ పార్టీ అధిక మెజార్టీతో గెలిచి టీడీపీ ప్రభుత్వం ఏర్పడుతుందని టీడీపీ నాయకులు అన్నారు. బుధవారం సరియాపల్లిలో ఇంటింటి టీడీపీ ప్రచారం చేపట్టారు. చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు.

పింఛనుదారులకు కష్టాలు

విశాలాంధ్ర - పలాస : ఒకటో తేదీ ఇవ్వాల్సిన పింఛన్లు అధికారుల నిర్ల క్ష్యానికి పండు టాకులకు కష్టాలు తప్పలేదు. 3వ తేదీ ఉదయం 9 గంటలకు నుంచి పింఛన్లు పంపిణీ చేస్తామని చెప్పి వాయిదా వేశారు. మరో వైపు పింఛన్లు డబ్బులు బ్యాంకుల్లో జమ చేయడంలో జాప్యం జరగడంతో పట్టణాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రారంభమైతే గ్రామీణ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి పింఛన్లు పంపిణీ ప్రారంభించారు. ఎన్నికల నియమావళి అడ్డు తగలడంతో పింఛన్లు లబ్దిదారుల్లో కొంత గందరగోళం నెలకొంది. పలాస మున్సిపాలిటీలో 6265 పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా బుధవారం 3.30 గంటలకు 2385 పింఛన్లు పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ తెలిపారు. మండలంలో 6412 పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా సాయంత్రం 5 గంటలకు 2533 పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపిడివో మెట్ట వైకుంఠరావు తెలిపారు. ఇదిలా ఉండగా పింఛన్లు పంపిణీ చేసే ప్రాంతాల్లో అవకాశం లేని చోట్ల టెంట్లు, ప్రతీ సచివాలయం వద్ద తాగునీరు అందుబాటులో ఉంచారు.

వృద్ధాశ్రమానికి వితరణ

విశాలాంధ్ర - సోంపేట : సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న వాన ప్రస్థాశ్రమంలో గల వృద్ధులు, అనాధల సేవా సహాయార్థం సోంపేట వెలుగు ఏపీఎం వి.వి.రవణమ్మ దంపతులు పాతిక వేల రూపాయలు, అలాగే సోంపేట మండల వెలుగు విఓఏలు పాతిక వేల రూపాయలు కలిపి మొత్తం 50 వేల రూపాయలు ఆశ్రమ నిర్వాహకులు గుల్లరమేష్, మోహన రావులకు బుధవారం అందజేశారు. ఏపీఎం రవణమ్మ దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా వానప్రస్థాశ్రమాన్ని సందర్శించి వృద్ధుల సేవల కోసం ఈ సహాయాన్ని వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛందంగా ఆరుగురు వాలంటీర్లు రాజీనామ

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక సచివాలయం-3 పరిధిలో వున్న ఆరుగురు వాలంటీర్లు బుధవారం తమ పదవులకు స్వచ్ఛం దంగా రాజీ నామా చేసి, ఆ పత్రాలను ఎంపిడివో, జి.రామకృష్ణకు అందచేశారు. రాజీనామా పత్రాలు సమర్పించిన వారిలో వాలంటీర్లు, నడితోక భార్గవ్, కొత్త అజిత్, బొమ్మాలి ఉదయ్, మెట్ట యమున, అప్పలం సతీష్, గురివిల్లి ధిల్లేశ్వరరావు వున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రతినిధులు, శ్రీముఖలింగం దేవాలయం డైరక్టర్, సవర శైలజ, కళింగ కోమట్ల కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్, పొట్నూరు సాయిప్రసాద్, వైసిపి జిల్లా యువజన కమిటీ ప్రధాన కార్యదర్శి, దండి జయప్రకాష్, బుద్ధల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు చూపిస్తున్న ఆధరాభిమానాలే కొండంత అండ

మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

విశాలాంధ్ర - అరసవల్లి : శ్రీకాకుళం నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న ఆదరాభి మానాలే మాకు కొండంత అండని, ఎప్పుడు తమ గుండెల్లో పదిలంగా ఉంచుకుంటామని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి తెలిపారు. క్లిష్ట సమయంలో మనమందరం సంయమనం పాటిద్దామన్నారు. శ్రీకాకుళంలోని అరసవల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుండ దంపతులు మాట్లాడారు. ఎంతో బీజీగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పటికీ సుమారు గంటన్నర పాటు సమయం ఇచ్చి తమతో ఆయన మాట్లాడి అన్ని విషయాలు చర్చించారన్నారు. ఆయన చూపిన ప్రేమ తమ జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేమన్నారు. క్లిష్ట సమయంలో ఎథిక్స్ ను పాటిస్తే సమాజానికి మేలు చేసే వారమవుతామని అంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. అధినేత చంద్ర బాబు నాయుడును కలిసే సమయంలో మాతో పాటు సీనియర్నాయకులు ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు,సింతు సుధాకర్, మాదారపు వెంకటేష్, ప్రధాన విజయరాంతో పాటు శ్రీకాకుళం నగరం, రూరల్, గార మండలాల ముఖ్యులు మా తోపాటు ఉన్నారని వారందరికి మా ధన్యవాదాలు అన్నారు. జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఈ విషయంలో రెండు మూడు రోజులు వేచి ఉండమని చెప్పారని ఇది క్లిష్ట సమయం కనుక అంతా సంయమనం పాటించాలన్నారు. రెండు సంవత్సరాల నుంచి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతో ఎదుర్కొంటున్న సమస్య కాబట్టి, పరిష్కారం చేయకపోవడం వల్ల అది జటిలమైందన్నారు. ఈ సమస్య పట్ల మనమందరం సంయమనం పాటించాలని కోరుతున్నా మన్నారు.మా దంపతులు, మీరు కలిసికట్టుగా నియోజకవర్గ ప్రజల భవిష్యత్ కోసం, మనలో మనకి ఉన్న నమ్మకాలని కట్టడి చేసుకోవడానికి బలంగా నిలబడ్డడానికి ఆలోచించుకోవాలన్నారు. అందరూ సహకరిస్తారన్న నమ్మకం మాకు ఉందని గుండ దంపతులు తెలియజేశారు.

పింఛనుదారులకు ఈ కష్టాలు తెచ్చింది చంద్రబాబే...

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : పింఛనులు ప్రతీ నెల 1వ తేదీనా వాలంటీర్లు పింఛను దారుల ఇంటికి వెళ్ళి ఉదయానే ఇచ్చావారు... అలా ఇవ్వకుండా ప్రతి పింఛను దారుడు సచివాలయకు వెళ్ళి అక్కడ గంటల తరబడి లైన్‌లోనిలుచోని పింఛను తీసుకోవాలని కారణం చంద్రబాబునాయుడేనని మండల పరిషత్ అద్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరావు, మండల పార్టీ అద్యక్షుడు నూక సత్యరాజు, పీఏసీఎస్ అద్యక్షులు బాడాన మురళిలు అన్నారు. బుధవారం మండ లం చిట్టేవలస పంచాయతీ చవిటిపేట గ్రామంలో అలాగే హరిశ్చంద్రపురం పంచాయతీ వింజాం పాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పింఛను దారులు ఈ రోజు ఇన్ని కష్టాలు పడడానికి కారణం చంద్రబాబు అయని మీరు చంద్రబాబుకు ఓటేసే మళ్ళి ఐదేళ్లు ఈ పరిస్థితే జరుగుతుందని అందుకే ప్రతీ ఓటరు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సచివాలయ కన్వీనర్ గడ్డవలస నాగభూషణ రావు, వైస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, మండల విప్ బొడ్డు అప్పన్న, స్థానిక సర్పంచ్‌లు సంపతిరావు వెంకటరమణ, గురువెళ్ళి కేశవరావు, ఎంపీటీసీలు బగాది దివాకర్, పూజారి సత్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు కవిటి రామరాజు, మెట్ట సింహాచలం, గురువెళ్ళి కేశవరావు, బగాది దివాకర్, పూజారి లక్ష్మణ రావు, బమ్మిడి గణపతి, పేడాడ వెంకట రావు, సుంకరి జనార్ధనరావు,కాళ్ళ సంజీవరావు, బొడ్డు చెంచులు, సింగుపురం వినోద్, సంపతిరావు వెంకట రమణ, పొన్నాన మోహనరావు, నేతింటి సింహాచలం, గొద్దు చిరంజీవి, హనుమంతు గోవింద్, హనుమంతు దాలయ్య, బమ్మిడి శ్రీరామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులు చట్టరీత్య నేరం : ఎస్ఐ మొజ్జాడ ప్రవల్లిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : లైంగిక వేధింపులు చట్టరీత్య నేరమని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ మొజ్జాడ ప్రవల్లిక బుధవారం అన్నారు. స్థానిక ఎల్.ఐసి కార్యాలయం ప్రక్కన గల కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్ష్యులు కూన అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీకాకుళం ఎస్. ఐ మొజ్జాడ ప్రవళ్ళిక మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే లైంగిక వేధింపులపై అవగాహన వుండాలని, వాటిని ఎదుర్కొంటే, వెంటనే తల్లితండ్రులకు, కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్లాలని అన్నారు. చాలా మంది విద్యార్థులు సిగ్గుపడి, సరైన అవగాహన లేక, ఎవరితోనూ చెప్పుకోలేక సమస్యలను పెద్దవి చేసుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. భారతదేశంలో 2013 లో పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించడానికి ఒక చట్టం రూపొందించబడిందన్నారు. ప్రజలలో చైతన్యం తేవటానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. డా. జామి భీమ శంకర్, జెసి శ్రీకాకుళం మెయిన్ అధ్యక్ష్యులు కూన అనిల్ కుమార్ లు మాట్లాడుతూ ఇప్పటికి కూడా చాలా మంది మహిళకు ఇలాంటి చట్టాలపై అవగాహన ఉండటం లేదని, ఇలాంటి అవగాహనా కార్యక్రమాన్ని జెసిఐ శ్రీకాకుళం మెయిన్ ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనందదాయక మన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శివ శంకర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ పిఓ మజ్జి శ్రీనివాసరావు, సెక్రటరి జెసి జె.హరీష్, ట్రెజరర్ జెసి బి.మధు, వైస్ ప్రెసిడెంట్ లు జేసీ, డా. టి. మణికంత, ఆర్ శ్రీనివాస్, ఉర్లం. శివతేజ, డైరెక్టర్ లు పి.సాయి, కిరణ్ పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం సాగిస్తున్న తెలుగుదేశం నాయకులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం ఆకాశలక వరం పంచాయతీ, సుగ్గువానిపేట, సీరప్పవానిపేట గ్రామాల్లో సంత బొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో బుధవారం జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హయంలో, ఎమ్మెల్యే కింజరాపు అచ్చంనాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వివరించారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేసి,కరపత్రాలు ఇంటింటికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న తో పాటు సంతబొమ్మాళి మండలంలో కల తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ అడ్డుకునే పాపం చంద్రబాబుదే : చింతాడ

విశాలాంధ్ర - ఆమదాలవలస : చంద్రబాబు కుట్రలతో పెన్షన్ దారుల నోటి దగ్గర కూడు లాగేసినట్టైందని ఈ పాపం ముమ్మాటికీ చంద్రబాబుదేనని ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జ్ మరియు ఇచ్ఛాపురం నియోజకవర్గం పరిశీలకులు చింతాడ రవికుమార్ స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు బినామీ అయిన నిమ్మగడ్డ రమేష్ కుమార్ కుట్ర పూరిత రాజకీయాలతో వాలంటీర్లను ప్రజలకు దూరం చేయ గలిగామని చంద్రబాబు బృందం చంకలు గుద్దుకున్నా ఒకటోతేదీ రావడంతో వారి వెన్నులో వణుకు మొద లైందని, పేదలపై వారికున్న ప్రేమ తేట తెల్లమైందని రవికుమార్ అన్నారు. అవ్వా తాతల పెన్షన్ విషయంలో దొంగే దొంగ అన్నట్టుగా చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తున్నాడని, వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నుండి నేటి వరకు ఎంతో నిబద్ధతతో వృద్ధులు, వికలాంగులకు అడుగు బయట పెట్టనీయకుండా ఒకటో తేదీన పెన్షన్ చేతికందించిన జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు నిలిపేయాల్సిన అవసరం ఏముందని రవి కుమార్ ప్రశ్నించారు. ఎన్నకల ముందు ప్రజలకు అడ్డంకులు సృష్టించిన చంద్రబాబు కు ఓటేస్తే ప్రజల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ప్రజలే గమనించాలని కోరారు. ఒకటో తేదీ ఎప్పుడొస్తుందా అని ఎదురు చూసిన అవ్వా తాతలకు చేతికందిన పింఛను సొమ్ముతో మందులు, నిత్యావసర సరుకులు కొనుక్కొని అనందంగా జీవనం గడపాల్సినవారు టీడీపీ జనసేన దుర్మార్గపు చర్యల వలన, చంద్రబాబు బినామీ అయిన నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఎలక్షన్ కమీషన్ కు చేసిన ఫిర్యాదు వలన, వాలంటీర్లపై చంద్ర బాబు, పవన్ కల్యాణ్ ఏడుపు వలన నేడు నడవలేని వృద్ధులకు, వికలాంగులకు ఈ దుస్థితి ఏర్పడిందని రవికుమార్ తెలిపారు. ప్రజలు వీటిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని, ఒకవేళ చంద్రబాబు వస్తే ఇలాంటి చర్యలు పునరావృతం అవుతాయని రవికుమార్ హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ అభివృద్ధికి మద్దతు పలికి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చెయ్యాలని చింతాడ రవికుమార్ కోరారు.

వృద్దులకు నరకయాతన చూపిస్తున్న చంద్రబాబు

యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ దాస్, ధర్మాన రామలింగం నాయుడు

విశాలాంధ్ర - జలుమూరు : దేవతలు చేస్తున్న యజ్ఞంపై.. రాక్షసులు రక్తం పోసి పాడు చేసినట్టు... జగనన్న చేప ట్టిన సంక్షేమ యజ్ఞాన్ని.. చంద్రబాబు నాశనం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్, నరసన్నపేట నియోజక వర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు లు దుయ్యబట్టారు. బుధ వారం జలుమూరు మండలం అంధవరం, రామకృష్ణపురం పంచాయతీలో ఎన్నికల ప్రచారం కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... చంద్రబాబు బతుకంతా అబద్దాలు కుట్రలు.. కుతంత్రాలేననీ... వాలంటీర్ వ్యవస్థ పై అక్కసుతో ఈసీకి ఫిర్యాదులు చేయించి... అవ్వ తాతలకు ఇంటికి వద్దకు వెళ్ళి వాలంటీరు పెన్షన్ ఇచ్చే విధానాన్ని నిలుపుదల చేయించి.. వృద్ధుల ఉసురు పోసుకున్నాడని వీరు ఆరోపించారు. అవ్వ తాతలకు నరకయాతన చూపిస్తున్న చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణాపురం అంధవరం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి యువ నాయకులు ప్రచారం చేపట్టాగా. ఇంటింటా కుంకుమ తిలకాలు కర్పూర హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధర్మాన కృష్ణ దాస్ కు మద్దతు పలకాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విటల్ రావు, పిఎ సిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు, పాగోటి రాజప్పలనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, జేసి ఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, మండల యువజన విభాగం అధ్యక్షుడు జుత్తు నేతాజీ, దాము మన్మధరావు, జిల్లా పార్టీ మహిళా విభాగం కార్యదర్శి గురువిళ్ళ రమణి, స్థానిక సర్పంచ్ రేగాన శ్యామలరావు, సవలాపురపు ఆదిబాబు, సర్పంచులు ఎంపీటీసీలు వెలమల అసిరినాయుడు, తాడేల త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తి నివాస భవన నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కోటబొమ్మాళి కోర్ట్ ఆవరణలో న్యాయమూర్తి నివాస భవన నిర్మాణానికి జూనియర్ సినియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు బిఎంఆర్ ప్రసన్న లత బుధవారం భూమిపూజచేసి పునాది రాయిని వేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్ట్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలపై న్యాయమూర్తి నివాస భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశామన్నారు. రోడ్లు మరియు భవన నిర్మాణ శాఖవారి ద్వారా ఈ నివాస భవన నిర్మాణం జరుగుతుందని, ఒక కోటి రూపాయల అంచనాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్ట్ అనుమతిని మంజూరు చేశారని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాధుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, ఆర్అండ్‌బి డీఈ తిరుపతి రావు, కోటబొమ్మాళి, టెక్కలి, పలాస కోర్ట్‌ల సూపెరింటెండెంట్లు వెంకటరావు, నాగభూషణ రావు, జగన్నాధ పాణిగ్రాహి, సీనియర్ న్యాయ వాదులు తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టీ కే ఎం) విడుదల చేసింది. ఎ-ఎస్ యువీ విభాగంలోకి కంపెనీ రీ-ఎంట్రీని గుర్తుచేస్తూ, పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్ ఆధునిక స్టైలింగ్, అత్యాధునిక ఫీచర్లు సాంకేతికతలను కలిగి ఉందని టీకేఎం ప్రతినిధి చెప్పారు. పూర్తి సరికొత్త అర్బన్ క్రూయి జర్ టైజర్ 1.0 లీ టర్బో, 1.2 లీ పెట్రోల్ ఈ - సీఎన్‌జీ ఎంపికలలో అందుబాటులో ఉందన్నారు. 1.0 టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మరియు 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్‌లో అందు బాటులో ఉందన్నారు. తద్వారా పవర్ పెర్ఫార్మెన్స్ ప్రాధాన్యతలు రెండింటికీ ప్రాధాన్యత ఇచ్చే కస్టమర్‌లకు వైవిధ్యమైన ఎంపికను అందిస్తుంది. 1.2 లీ పెట్రోల్ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మరియు ఇంటెలిజెంట్ గేర్ షిఫ్ట్ (ఐజీఎస్)లో వస్తుంది. 1.2 లీ ఈ- సీ ఎన్ జీ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌లో లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన టొయోటా కిర్లోస్కర్ మోటర్ యొక్క ఎండి టొయోటా మోటర్ కార్పొరేషన్ (టీఎంసీ రీజినల్ హెడ్ మసకాజు యోషిమురా మాటా డుతూ, " భారతీయ మార్కెట్ ఎల్లప్పుడూ తమకు చాలా ముఖ్యమైనదన్నారు. కొత్త ఆవిష్కరణ పై టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ, "పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్ పవర్ ప్యాక్డ్ పనితీరు, అత్యుత్తమ శ్రేణి ఇంధన సామర్థ్యం మరియు అద్భుతమైన బాహ్య రూపాన్ని మిళితం చేసిందన్నారు. 6 ఎయిర్‌బ్యాగ్‌లతో కూడిన భద్రతా ఫీచర్లు, హిల్ హెూల్డ్ అసిస్ట్‌తో వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్ %ఉ% ఇతర అధునాతన ఫీచర్‌లతో పాటు రోల్ ఓవర్ మిటిగేషన్ సురక్షితమైన డ్రైవింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తాయి" అని అన్నారు.

తాళ్లవలసలో వైకాపా పార్టీ ప్రచారం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం తాళ్ళవలస పంచాయతీలో వైకాపా పార్టీ ముఖ్య నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ కార్యక్రమాలను ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు కోత సతీష్ లు ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలను మీ ఇళ్ళవద్దకే చేరాయని అన్నారు. మళ్ళీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేయాలనీ వారు కోరారు. అలాగే టెక్కలి నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దువ్వాడ శ్రీనివాసరావు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

గొదలాంలో త్రాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర పంచాయతీ లోకల గొదలామ్ గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కరించినట్లు బోరుభద్ర పంచాయతీ సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం లక్ష్మయ్య తెలిపారు. గత కొద్ది రోజులుగా ఆ గ్రామానికి నీరు సరఫరా అయ్యే పైప్ లైన్ పాడవడంతో, త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారని సర్పంచ్ తెలిపారు. ఈ మేరకు వెంటనే స్పందించి త్రాగునీటి పైపులైను మరమ్మతులు చేయించి, త్రాగునీటి సమస్యను పరిష్కరించినట్లు సర్పంచ్ తెలిపారు.

అచ్చెన్నాయుడుకు పరామర్శించిన పలువురు నాయకులు

విశాలాంధ్ర - కోట బొమ్మాళి : టీడీపీ రాష్ట్ర అధ్య క్షులు, టెక్కలి శాసన సభ్యులు కింజ రాపు అచ్చెన్నాయుడు తల్లి కళా వతమ్మ ఇటీవల అనా రోగ్య ంతో మృతి చెందడంతో అచ్చెన్నా యుడుకు బుధవారం నిమ్మాడ ఆయన స్వగృహంలో జనసేన జిల్లా అధ్యక్షులు పి. చంద్రమోహన్, ఆమదాలవలస ఇన్‌చార్జ్ రామ్మోహన్, నరసన్న పేట ఇన్‌చార్జ్ బి. ప్రవీన్, టెక్కలి ఇన్‌చార్జ్‌లు కణితి కిరణ్‌కుమార్, పల్లి కోటేశ్వరరావు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మెట్ట తిరుమలరావు తదితరులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కళావతమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే జిల్లా నలుమూలల నుంచి బీజేపీ, టీడీపీ. వైకాపా తదితర పార్టీలకు చెందిన నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రతినిధులు అచ్చెన్నాయుడుకు కలిసి పరామర్శించారు.

టీడీపీ గెలిపే ధ్యేయంగా మహిళా వ్యూహం ఉండాలి

టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్రంలో జరుగుతున్న శాసనసభ ప్రతిష్టాత్మక ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ గెలిపే ధ్యేయంగా మహిళలు పక్కా వ్యూహం అవసరమని జిల్లా తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ మహిళలకు పిలుపునిచ్చారు.మండల కేంద్రం ఎర్ర వారి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన మండల తెలుగు మహిళ విస్తృత సమావేశంలో మాజీ సర్పంచ్, మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో పాల్గొని పై విధంగా అన్నారు.రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనను అంతం చేయడానికి నేటి మహిళలే కీలక టిడిపి గెలుపు రథసారథులు కావాలని కోరారు.పార్టీ గెలుపు కోసం నిరంతరం ప్రజల మధ్య సర్కారు తీరును వివరించి మహిళా ఓటింగ్ శాతాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సిగిలిపల్లి రామ్మోహనరావు, ఎంపీటీసీలుఅనకాపల్లి వాణి, బాదాన హారిక, పట్టణ టిడిపి అధ్యక్షులు అనకాపల్లి శ్రీ రంగనాయకులు, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దిల శ్రీనివాసరావు,మాజీ ఏఎంసీ చైర్మన్ అన్నెపు రాము, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శంకర్ భాస్కరరావు, మండల టిడిపి ఉపాధ్యక్షులు బాదాన శేషగిరి నాయుడు, సీతారామారావు, గణపతి, సత్యం, మండల టిఎన్టియుసి అధ్యక్షులు మొకర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీరు రాజీనామ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం చీపుర్లపాడు పంచాయతీ పరిధిలో దుర్గంపేట గ్రామానికి చెందిన గ్రామ వాలంటీరు నెయ్యిల సురేష్‌కుమార్ బుధ వారం వాలంటరీ పోస్టుకు రాజీనామ చేసి సంబందిత కాఫీని సచివాలయ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా అయన విలేకర్లుతో మాట్లాడుతూ ప్రజలకు సేవచేయాలనే ఉద్దేశ్యంతో గ్రామ వాలంటీరుగా పని చేశానని, టిడిపి నాయకుడు పిర్యాదు మేరకు ఎన్నికల కమీషనర్ వాలంటీరులు ఎవ్వరు విధుల్లో పాల్గొనరాదని ఆదేశాలు జారీ చేశారని, అలాటప్పుడు వాలంటరీ పదవి నాకెందుకని రాజీనామచేశానని ఆయన తెలిపారు. వాలంటీరు అనేది జీతం తీసుకొని పనిచేసే ఉద్యోగం కాదని, ప్రజలకు సేవచేయడమని, ప్రజలకు సేవలు చేయనప్పుడు వాలంటరీ పదవులు ఎందుకని అయన అన్నారు. నా పరిదిలో ఉన్న పించను దారులంతా మా ఇంటికి వచ్చి పించను ఎప్పుడు ఇస్తావు అని అంటుంటే నాకు చాల బాదేసిందని అయన ఆవేదన వ్యక్తం చేశారు.

గిరిజన వృద్ధులకు ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ చేయండి

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట : మండలంతో పాటు మరికొన్ని మండలాలలో గిరిజన ప్రాంతాలు ఉన్నాయని ఆయా వృద్ధులకు ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు వాబ యోగి కోరారు. బుధవారం ఉదయం ఆయన సారవకోటలో గిరిజన గ్రామాలలో ఎంతో మంది వృద్ధులకు ఇంటి వద్దకే పెన్షన్లు అందించేందుకు గాను చొరవ చూపాలని తెలిపారు. జిల్లా కలెక్టర్కు ఐటీడీఏ పీవోకు కోరమన్నారు.

ఎలాంటి ప్రచారానికైనా అనుమతి తప్పనిసరి

జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేపట్టబోయే ఎలాంటి ప్రచారానికైనా సంబంధిత ఎన్ని కల అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సిందేనని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ స్పష్టం చేశారు. లోక్ సభ వరకూ జిల్లా ఎన్నికల అధికారి, అసెంబ్లీ నియోజ వర్గాలకు సంబంధించి అక్కడి ఆర్.వో.లు అనుమతులు ఇస్తారని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో 40వ వారపు సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ క్రమంలో వివిధ అంశాలపై చర్చించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ పలు సందేహాలను నివృత్తి చేస్తూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఇతర నిబంధనలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ఇతరులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార అనుమతులకు దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోగా ఏకగవాక్ష విధానం ద్వారా అనుమతులు ఇస్తామని, వివరాలన్నీ సక్రమంగా ఉంటే 24 గంటల్లో కూడా అనుమతులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. సువిధ యాప్ లో లేదా ప్రత్యక్షంగా పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించి జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్సులో ఏర్పాటు చేసిన సింగిల్ విండో విభాగంలో, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పార్టీల ప్రతినిధులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అన్ని రకాల అంశాలకు ఒకేసారి దరఖాస్తు చేసుకొంటే అనుమతుల జారీ ప్రక్రియ సులువవుతుందని, ఇప్పటివరకు 150కి పైగా దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేశామన్నారు.

- ఏప్రిల్ 14వ తేదీ వరకు ఓటు నమోదుకు చివరి అవకాశం

2024, ఏప్రిల్ 14వ తేదీ వరకు కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు ఫారం-6 సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. 2024, ఏప్రిల్ 2 ముందు తేదీ నాటికి వచ్చిన అన్ని రకాల దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు చేపట్టామని చెప్పారు. అన్ని రకాల చేర్పులు, మార్పులు చేశాక జిల్లాలో ఓటర్ల సంఖ్య 18,66,030గా నమోదైందని వివరించారు. ఇప్పటి వరకు 2,55,633 మందికి కొత్త ఎపిక్ కార్డులు పోస్టల్ ద్వారా అందజేశామని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాలో వివిధ రకాల ఘటనల్లో ఎఫ్.ఐ.ఆర్.లు కూడా నమోదు చేశామని చెప్పారు. సి విజిల్ బృందాలు ఫిర్యాదు అందిన వంద నిమిషాల్లోనే 95 శాతం ఫిర్యాదులు పరిష్కరించారని వివరించారు. సామాజిక పింఛన్లను ఈనెల 6 తేదీలోగా పంపిణీ చేస్తామని, పంపిణీ కోసం ఎక్కడా వాలంటీర్లను వినియోగించడం లేదని, సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తున్నారని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతి రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రౌతు శంకరరావు (వైయస్సార్సీపీ), కె.వి.రామరాజు (టిడిపి), బోకర నారాయణరావు (బి.ఎస్.పి), దేశళ్ళ గోవింద మల్లిబాబు (కాంగ్రెస్), రట్టి ప్రకాశరావు (సిపిఎం), ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు చుక్కలు చూపుతున్న ఓటర్ల

- బావ మరుదులు మధ్య ఇండిపెండెంట్ ప్రచార జోరు

- ప్రధాన పార్టీలను పట్టించుకోని ఓటర్

విశాలాంధ్ర - ఆమదాలవలస : సార్వత్రిక ఎన్నికల సమరానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసి పది రోజు లైనా ప్రధాన పార్టీ అభ్యర్థుల ప్రచారం జోరం దు కోలేదు. మరోవైపు వైసీపీలో టిక్కెట్ ఆశించి బంగపడ్డ సువ్వారి గాంధీ ప్రధాన పార్టీల అభ్యర్థులను తలదన్నేలా ప్రచారం లో ముందుకు దూసుకుపోతున్నారు. అయితే ఓటర్ మాత్రం బింకం వహిస్తూ అభ్యర్థులకు చెమటలు పట్టిస్తున్నారు. ఆమదాలవలస అంటే గతంలో బొడ్డేపల్లి వెర్సెస్ తమ్మినేని కుటుంబాలు మాత్రమే. తాజా పరిస్థితులు అలా లేవు. టిడిపి నుంచి కూన రవికుమార్‌కు ప్రత్యర్థి లేకపోవడంతో అభ్యర్థి ఎంపిక తేలికయింది. అయితే వైసీపీ నుంచి తమ్మి నేని సీతారాం తో పాటు గాంధీ, చింతాడ రవికుమార్లు టిక్కెట్ ఆశించారు. సువ్వారి గాంధీకి వైసీపీ అధిష్టానం టికెట్ ఇస్తామని మాట తప్పిందని, సీతారాంకే మొగ్గుచూపు దంతో గాంధీ రెబల్ అభ్యర్థిగా మారారు. చింతాడ రవి కుమార్ ను బుజ్జగించి ఇచ్చా పురం నియోజకవర్గ పరిశీలకునిగా నియమి స్తూ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత నామి నేటెడ్ బదులు ఇస్తామని చెప్పడంతో చల్లబ డ్డారు అని వినికిడి. గాంధీ మాత్రం గత జగన్ ప్రజా సంకల్ప యాత్రలో తనకు సీటు ఇస్తా నని మాట ఇచ్చి తప్పారని అందుకే ఇండి పెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగానని బాహా టంగానే చెబుతున్నారు. ఈ క్రమంలో సీతా రాంకు టికెట్ ప్రకటించిన వెంటనే గాంధీ తిరుగుబాటు ప్రకటించి ఆయన కుటుంబా నికి ఇచ్చిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని త్యజించి ఆయన వర్గం వారిచే రాజీనామాలు చేయించి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగేందుకు సిద్ధమయ్యారు. అంతే కాకుండా ప్రధాన పార్టీలను కాదని నియోజక వర్గ ప్రచారంలో గాంధీయే దూసుకుపోతు న్నారు. ప్రతి గ్రామంలో తనకంటూ బందు వర్గాన్ని తన వైపు తిప్పుకొని ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆయన వెనుక జనం కూడా బాగానే వస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులైన వందనం బావ బావ మరుదులు సీతారాం, రవికుమార్ ప్రచారం నిర్వహిస్తు న్నప్పటికీ జనం అంతగా పోగవడం లేదు. వారి కుటుంబ సభ్యులతో ప్రచారం నిర్వ హిస్తున్న ప్రజలు మాత్రం వారి వెంట నడవ దం లేదు. దీంతో అభ్యర్థులు బయటకు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ లోపల ఆందోళన చెందుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. మరోవైపు ఎన్నికలకు ఎక్కువ సమయం ఉండటంతో ప్రధాన పార్టీ అభ్య ర్థులు సమయం ఇంకా ఉందిలే అన్న ధీమా తో కూడా ఉన్నారు. ప్రచారానికి వెళ్తే రోజుకు లక్షల్లో ఖర్చు కానుండడంతో ప్రస్తుతానికి కానిచ్చాము ,, అన్నట్టు నిర్వహిస్తున్నారు. ముమ్ముందు దీన్ని ఉధృతం చేసి దూసుకె ళ్తామని శ్రేణులు వద్ద చెబుతున్నారు. సీతా రాం రవికుమార్ వెంట ప్రచారంలో ప్రధాన మైన శ్రేణులు తప్ప జనం కనిపించడం లేదు. మరోవైపు గాంధీ బావ మరుదు ల మధ్య ఆముదాలవలస నియోజకవర్గం ఎలా దోపిడీకి గురైం దో వెలు గెత్తి చాటుతున్నారు. అయితే ఈయన చెప్పుకోదగ్గ ఓట్లు సాధించ గలరేమోగాని విజయం బావమరుదుల మధ్య ఊగిసలాడుతుందని రాజకీయ విశ్లే షకులు భావిస్తున్నారు. ఇంకా ప్రచారానికి 40 రోజులు పాటు సమయం ఉండటంతో రాజ కీయ వాతావరణం వేడెక్కి మార్పులకు గురవు తుందని కూడా చెబుతున్నారు. ముమ్మందు ఎటువంటి రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి మరి.

టెక్కలిపాడు జంక్షన్ వద్ద రూ.3,01,400 స్వాధీనం

విశాలాంధ్ర - జలుమూరు : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపడుతున్న తనిఖీలలో భాగంగా ఎటువంటి ఆధారాలు లేకుండా తరలి స్తున్న నగదును స్వాధీనం చేసుకున్నామని ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి తిరుపతిరావు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం జలుమూరు నుంచి నరసన్నపేట వైపు వెళుతున్న ద్విచక్ర వాహనదారుని టెక్కలి పాడు జంక్షన్ వద్ద తనిఖీ చేయగా.. రూ. 3,01,400 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ఓటు మనందరి హక్కు

విశాలాంధ్ర - జలుమూరు : ఓటు మనందరి హక్కు అని వైఎస్సార్ క్రాంతి పథం సీసీ టి. వి. రమణ అన్నారు. జలుమూరు మండలం యలమంచిలి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఓటర్లకు అవగాహన సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని, అదే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలతో ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు.

శ్రీముఖలింగేశ్వరుని దర్శించుకున్న జడ్పీ చైర్‌పర్సన్

విశాలాంధ్ర - జలమూరు : మండలం శ్రీముఖలింగం లో వెలసిన సుప్రసిద్ధ దైవ క్షేత్రము దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయాన్ని జడ్పీ చైర్పర్సన్ పి.విజయ బుధవారం దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు నాయుడుగారి రాజశేఖర్ తదితర అర్చకులు ఆమె పేరున ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరము శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయ మహత్యాన్ని అర్చకులు ఆమెకు తెలియజేశారు.

పలాసలో త్రిముఖ పోటీ..!

విశాలాంధ్ర-పలాస : జిల్లాలో రాజకీయ కేంద్రంగా ఎదుగుతున్న పలాస నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఏర్పడే పరిస్థితులు గోచరిస్తున్నారు. 2024 ఎన్నికలు మరో 40 రోజులు ఉండగా అప్పుడే పోటీ చేసే అభ్యర్థులకు ఓటర్లు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. పలాస టీడీపీ అభ్యర్థిగా గౌతు శిరీషా. వైకాపా అభ్యర్థిగా రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మధ్యే పోటీ ఉంటుందన్న సమయంలో అనూ వ్యూహంగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దివంగత పిసిసి అధ్యక్షులు మజ్జి తులసీదాస్ తనయుడు మజ్జి త్రినాద్‌బాబుకు కాంగ్రెస్ అధిష్టానం టిక్కెట్ ఇవ్వడంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు మరే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికలు వైకాపా, టీడీపీ మధ్య హెూరాహెూరిగా జరుగు తుందని భావిస్తున్న తరుణంలో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిగా త్రినాద్‌బాబును ప్రకటించడంతో నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జీవితేశ్వరరావు ఆధ్వర్యంలో చాప క్రింద నీరులా త్రినాద్‌బాబు తన ప్రచారాన్ని నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారు. ఈ నెల 6న రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తన స్వగ్రామం వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టేందుకు సన్నహాలు చేస్తుంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గౌతు శిరీషా కార్యకర్తల మెడలో కండువాలు వేస్తూ పార్టీలోకి ఆహ్వానించే పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే ఓటర్లు ఎవరికి అందలం ఎక్కించాలో ఒక నిర్ణయానికి ఇప్పటికే వచ్చినట్లు రాజకీయ అభిజ్ఞవర్గాలు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ అభ్యర్థి త్రినాద్‌బాబు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎం.ఎల్, జయభారత్ పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా పలాస నియోజకవర్గంలో 2,18,208 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించ నున్నారు. పలాస మండలానికి సంబంధించి 83,210 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 40,521, మహిళలు 42,677 ఓటర్లు, ఇతరులు 12 మంది ఉన్నారు. అలాగే మందస మండలానికి 68,704 ఉండగా అందులో పురుషులు 33,883, మహిళలు 34,809, ఇతరులు 12 మంది ఉన్నారు. వజ్రపుకొత్తూరు మండలానికి సంబంధించి 66,294 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 32,413, మహిళలు 33,879, ఇతరులు 2 ఓట్లు ఉన్నాయి. అయితే మజ్జి త్రినాద్‌బాబుకు నియోజకవర్గంలో 56వేల మంది కాళింగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉండగా, శ్రీశయన (సెగిడి) సామాజిక వర్గానికి చెందిన టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషాకు కేవలం 4వేల ఓటర్లు, జాలారి సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు కేవలం 3 వేలు ఆయా సామాజిక వర్గాలకు చెందిన ఓటర్లు మాత్రమే ఉంటారని సర్వేలు అంచనాలు వేస్తున్నాయి. ఇదిలా ఉండగా కాంగ్రెస్ అభ్యర్థి మజ్జి త్రినాద్‌బాబుకు మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో రాజకీయంగా మజ్జి కుటుంబంలో సత్సంబంధాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే దీనిని ఓటు రూపంగా మలుచుకునేందుకు ఆయన తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా రాబోయే ఎన్నికలకు పలాస నియోజకవర్గంలో అందరి మదిలో ఉత్కంఠ నెలకొనే పరిస్థితులు ఉన్నాది. ఎవరు విజేతలవుతారో ఎవరి నెత్తిన ఓటర్లు శతగోపం పెడతారో కొన్నాళ్లు వేచి చూడక తప్పదు.

ఆక్రమణలకు సర్వేయర్ సిబ్బందితో కొలతలు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం శ్రీముఖలింగం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఆక్రమణకు గురైన బ్రాహ్మణ రేవు అభివృద్ధికి డ్వామా పిడి ఆదేశాలు మేరకు ఉపాధి హామీ పనులు చేపట్టి, ముందుగా రేవు ఆక్రమణలు రద్దుచేసి రోవర్తో గ్రామ సర్వేయర్ రెవిన్యూ సిబ్బంది కొలతలు వేసి ఉపాధి హామీ సిబ్బందికి చెప్పడం జరిగిందని యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 20 ఏళ్లుగా వందలాది బ్రాహ్మణులకు రేవుకు రహదారి లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతూ అధికారులకు ఫిర్యాదు మేరకు రెవెన్యూ యంత్రాంగం పరిశీలన చేసి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ విధంగా భూ ఆక్రమణలు చేయటమనేది అవినీతి కిందకే వస్తుందన్నారు. గ్రామంలో ఎవరైనా ఈ విధంగా చేస్తే ఏసీబీ వాళ్లకు ఫిర్యాదు చేసి విచారణ చేసి చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్ భాస్కర్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్ పలువు రైతులు పాల్గొన్నారు.

దేశం గూటికి చేరిన పొందూరు వైసీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర - పొందూరు : పొందూరు మండల టిడిపి అధ్య క్షులు చిగిలిపల్లి రామ్మోహన రావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు అనకాపల్లి శ్రీ రంగ నాయకులు ఆధ్వర్యంలో బుధవారం వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. వీరంతా రైతులు కావడం విశేషం, గతంలో వైసీపీలో పనిచేసిన అనకాపల్లి సత్యం, అనకాపల్లి వెంకటరావు, అనకాపల్లి చెంచయ్య, చెల్లూరు పైడి నాయుడులకు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ కూన రవికుమార్ పార్టీ కండువాలను వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రంగనాయకులు, మండల తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులుబాదాన శేషగిరి నాయుడు, మొఖర సత్యనారాయణ, రైతు నేతలు కొండల రాజారావు, అనకాపల్లి అప్పలస్వామి, రామారావు తదితరులు పాల్గొన్నారు.